ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 22.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. న్యూఢిల్లీలోని భారత్ మంటపంలో 9వ భారత అంతర్జాతీయ నీటి వారోత్సవాలు 2026 సదస్సును ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఈరోజు ప్రారంభించారు.

2. పశ్చిమ బెంగాల్‌లోని ఒక రాజ్యసభ స్థానానికి , పలు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న శాసనమండలి స్థానాల ఉప ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది.

3. 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రధానోత్సవం గుజరాత్‌లోని ఏక్తా నగర్ వేదికగా ఈరోజు సాయంత్రం జరుగుతుంది.

4. ఆసియా క్రీడలు 2026లో భారత మహిళల క్రికెట్ జట్టు ఫైనల్ మ్యాచ్లో శ్రీలంకకు 217 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది.

**VP- WATER WEEK**

న్యూఢిల్లీలోని భారత్ మంటపంలో జరుగుతున్న 9వ భారత అంతర్జాతీయ నీటి వారోత్సవాలు 2026 సదస్సును ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి... నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని, సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. నీటి యాజమాన్యంలో ఎదురవుతున్న సవాళ్లపై

చర్చించడానికి భాగస్వాములందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడంలో 'వాటర్ వీక్' అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

బైట్ ... సీపీ రాధాకృష్ణన్

కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ మాట్లాడుతూ... దేశంలోని ప్రతి పౌరుడికి సురక్షితమైన , తాగునీటిని అందించడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నీరు అనేది సమాజంలో అందరి సమిష్టి సంపద అని , కాబట్టి నీటి భద్రత బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. 'వాతావరణ పరిస్థి స్థితి నీటి నిర్వహణ ' అనే ఇతివృత్తంతో ఐదు రోజుల పాటు జరుగుతున్న ఈ అంతర్జాతీయ వేడుకలో విధానకర్తలు , ప్రపంచ నీటి రంగానికి చెందిన ప్రముఖులు, పరిశోధకులు, యువ నిపుణులు పాల్గొంటున్నారు.

NSD

**INDIA G20 ENERGY CONCENSUS**

అమెరికాలోని టెక్సాస్, హ్యూస్టన్ వేదికగా జరిగిన మూడు రోజుల జి 20 సమావేశాల్లో భారత్ సహా సభ్య దేశాలు నాలుగు ప్రధాన అంశాలపై ఏకాభిప్రాయం కుదుర్చుకున్నాయి. ఈ సమావేశంలో ప్రధానంగా గృహ ఇంధన ల భ్యత, ఇంధన ప్రాజెక్టుల వేగవంతమైన అనుమతులు, నీటి పునర్వినియోగం, కీలక ఖనిజాల సరఫరాను బలోపేతం చేయడంపై కీలక ఒప్పందాలు కుదిరాయి. LPG వాడకాన్ని వేగవంతం చేయడం ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలు స్వచ్ఛమైన ఇంధన విధానానికి మారడానికి మద్దతు తెలపాలని నిర్ణయించారు. అలాగే ఇంధన మౌలిక వసతుల ప్రాజెక్టులకు ప్రభుత్వ అనుమతులను వేగంగా , పారదర్శకంగా మంజూరు చేయాలని పిలుపునిచ్చారు. దీంతో పాటు వ్యవసాయం , తయారీ రంగం, స్థానిక అవసరాల కోసం నీటి నాణ్యత ఆధారంగా పునర్వినియోగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చివరగా, డేటా భాగస్వామ్యం, సాంకేతిక ఆవిష్కరణలు, ఉమ్మడి పెట్టుబడుల ద్వారా కీలక ఖనిజాల సరఫరా వ్యవస్థను సురక్షితంగా , విస్తృతంగా నిర్వహించేందుకు సభ్య దేశాలు అంగీకారం తెలిపాయి.

NSD

**EC - BYPOLL**

పశ్చిమ బెంగాల్‌లోని ఒక రాజ్యసభ స్థానానికి ఉపఎన్నిక నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఈరోజు ప్రకటించింది. తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ రుక్మిణి మల్లిక్ రాజీనామా చేయడంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈ ఉపఎన్నికకు సంబంధించి ఈ నెల 29 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండగా , అక్టోబర్ 16న పోలింగ్ నిర్వహిస్తారు. దీంతో పాటు పలు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న శాసనమండలి స్థానాలకు కూడా ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఉత్తరప్రదేశ్‌లో 11 స్థానాలు, బీహార్‌లో 8 స్థానాలు, మహారాష్ట్రలో 5 స్థానాలు, కర్ణాటకలోని 4 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎమ్మెల్సీ స్థానాలకు కూడా ఈ నెల 29 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండగా , అక్టోబర్ 23వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

NSD

**HEALTH SECRETARY-AI**

భారతదేశం నిర్మించుకున్న బలమైన డిజిటల్ పునాది , ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ద్వారా విస్తృతమైన , పరస్పర అనుసంధానత కలిగిన డిజిటల్ ఆరోగ్య వ్యవస్థను ఏర్పాటు చేయడానికి దోహదపడిందని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ తెలిపారు. న్యూయార్క్ లో జరిగిన ఎ గ్లోబల్ సౌత్ AI ఫ్రేమ్‌వర్క్ చర్చా కార్యక్రమంలో మాట్లాడు తూ ఆమె... గ్లోబల్ సౌత్ దేశాల కోసం భారత్ అభివృద్ధి చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డిజిటల్ ఆరోగ్య ఆవిష్కరణల అనుభవాలను పంచుకున్నారు.

NSD

**DAY SHAH-ANTF CONFERENCE**

న్యూఢిల్లీలో జరుగుతున్న రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల "మాదకద్రవ్యాల నిరోధక ప్రత్యేక దళం" అధిపతుల 3వ జాతీయ సదస్సును కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ప్రారంభించారు. మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మించి , భావి తరాలను మాదకద్రవ్యాల

మహమ్మారి నుండి కాపాడటమే లక్ష్యంగా మత్తు పదార్థాల నియంత్రణ సంస్థ ఈ రెండు రోజుల సదస్సును నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ANTF అధిపతులు హాజరయ్యారు. ఐక్య సంకల్పం - ఉమ్మడి బాధ్యత అనే ఇతివృత్తంతో ఈ సదస్సు జరుగుతోంది.

NSD

**UN-V4 INDIA MEETING**

న్యూయార్క్ లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల సందర్భంగా తొలి 'V4 ఇండియా' విదేశాంగ మంత్రుల స్థాయి సమావేశం జరిగింది. స్లోవేకియా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌తో పాటు పోలాండ్ , హంగేరీ, స్లోవేకియా, చెక్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రులు పాల్గొన్నారు. భారత్, విసెగ్రాడ్ గ్రూప్ సభ్య దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. వాణిజ్యం , పెట్టుబడులు, సాంకేతికత, ఆవిష్కరణలు, రక్షణ రంగం , కనెక్టివిటీ, విద్య, ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరచడం వంటి అంశాలపై సహకారాన్ని విస్తరించాలని నిర్ణయించారు. దీనితో పాటు అంతర్జాతీయ పరిణామాలు , శాంతి భద్రతలు , గ్లోబల్ సౌత్ ఎదుర్కొంటున్న సమస్యలపై సమిష్టిగా పనిచేయాలని మంత్రులు అంగీకరించారు.

NSD

**PRESIDENT- NATIONAL FILM AWARDS**

72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రధానోత్సవం గుజరాత్‌లోని ఏక్తా నగర్ వేదికగా ఈరోజు సాయంత్రం జరుగుతుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు పురస్కారాలను అందజేస్తారు. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని చాటుతూ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఈ వేడుకను దేశ రాజధాని ఢిల్లీ వెలుపల నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ వేడుకలో ప్రముఖ సీనియర్ నటుడు అనంత్ నాగ్‌కు 2024 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక 'దాదాసాహెబ్ ఫాల్కే' పురస్కారాన్ని రాష్ట్రపతి అందజేస్తారు. 2024 విభాగానికి గాను 'ఆర్టికల్ 370' ఉత్తమ చిత్రంగా ఎంపికవ్వగా, అదే చిత్రానికి గాను యామీ గౌతమ్ ఉత్తమ నటిగా పురస్కారం అందుకుంటారు.

'భ్రమయుగం' చిత్రానికి గాను మమ్ముట్టి, 'చందూ ఛాంపియన్' చిత్రానికి గాను కార్తిక్ ఆర్యన్ సంయుక్తంగా ఉత్తమ నటుడి అవార్డును పంచుకుంటారు. 'అమరన్' చిత్రానికి రాజ్‌కుమార్ పెరియసామి ఉత్తమ దర్శకుడిగా, 'కల్కి' ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా నిలిచాయి. 'స్వాతంత్ర్య వీర్ సావర్కర్' చిత్రానికి రణదీప్ హుడా ఉత్తమ నూతన దర్శకుడి అవార్డును గెలుచుకున్నారు. నాన్-ఫీచర్ విభాగంలో మరాఠీ చిత్రం 'భంగార' ఉత్తమ చిత్రంగా నిలవగా, 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ -  ఏక్తా కా ప్రతీక్' చిత్రానికి ఆనంద్ ఎల్ రాయ్ ఉత్తమ దర్శకుడిగా ఎంపికయ్యారు.

NSD

**ASIAN GAMES - CRICKET**

ఆసియా క్రీడలు 2026 మహిళల క్రికెట్ జట్టు ఫైనల్ మ్యాచ్లో భారత మహిళా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించింది. టాస్ గెలిచిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. భారత ఓపెనర్లు స్మృతి మంధాన, షఫాలీ వర్మ ఇద్దరూ ధాటిగా బ్యాటింగ్ చేస్తూ జట్టుకు మంచి ఆరంభాన్ని అందించారు. దాంతో శ్రీలంకకు 217 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

NSD

**MANDANA CREATES HISTORY**

భారత మహిళా క్రికెట్ జట్టు క్రీడాకారణి, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన అంతర్జాతీయ మహిళల క్రికెట్ లో 11 వేల పరుగుల మైలురాయిని దాటిన తొలి బ్యాటర్‌గా చరిత్ర సృష్టించారు. మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ నెలకొల్పిన 10 వేల 868 పరుగుల రికార్డును అధిగమించి, మహిళా క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన క్రీడాకారిణిగా మంధాన అగ్రస్థానానికి చేరారు.

NSD

**IMD WEATHER**

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, రాబోయే 24 గంటల్లో ఇది బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దీని

ప్రభావంతో ఈరోజు ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

NSD

**GAURAV DP-I 22.09.2026**

**VP- WATER WEEK**

Vice President C P Radhakrishnan today inaugurated 9th India International Water Week 2026 in New Delhi. Addressing on the occasion, he stressed upon the precise usage of water and highlighted that it should be conserved. He underlined that Water week is a significant platform to bring all stakeholder to deliberate upon processing challenges of water management.

**(Byte- VP)**

Jal Shakti Minister C.R Patil highlighted the importance of water conservation and said that government is committed in providing safe and sufficient drinking water to every citizen in the country. He said that Water is a shared resource, and therefore, water security is also a shared responsibility.

**(Byte- CR PATIL)**

The theme of this year's water week is Climate Resilient Water Management. The five-day international event will provide a multidisciplinary platform bringing together policymakers, global water leaders, experts, researchers, practitioners, industry, civil society and young professionals for dialogue, knowledge exchange, innovation and partnerships towards addressing emerging water challenges and advancing a water-secure and climate-resilient future.

**<><>SAKLEN/PHONE/AMAN/1156**

**GAURAV DP-I 22/09/2026**

**DAY SHAH-ANTF CONFERENCE**

Union Home Minister Amit Shah today inaugurated the 3rd National Conference of Anti-Narcotics Task Force (ANTF) Heads of States and UTs in New Delhi. The two day conference serves as a powerful platform to safeguard future generations from the menace of drugs. Heads of ANTFs

from 36 States and Union Territories are attending the conference, being organised by the Narcotics Control Bureau (NCB). Based on the theme of the United Resolve, Shared Responsibility, the conference is focussing on progress of targets assigned to State and UTs ANTFs in recently released Vision Document on Narcotics Control (2026-29). During the conference, deliberations will also focus on identifying and adopting appropriate strategies to further strengthen the Central Government’s measures for supply reduction, demand reduction, and harm reduction. The discussions are expected to generate actionable strategies to further strengthen drug law enforcement and keep the youth of the country away from drugs.

Union Home Ministry said that Central government is working in mission mode to protect the nation's youth from the adverse effects of drug abuse. The Ministry said that Prime Minister Narendra Modi has set the goal of a Viksit Bharat by 2047, and realizing this vision is not possible without building a drug-free India.

**<><>ANKIT/PHONE/DIPENDRA/1201**

**GAURAV DP-II 22/09/2026**

**UN-V4 INDIA MEETING**

The first V4 + India Foreign Ministers’ Meeting was held on the margins of the Session of the United Nations General Assembly in New York yesterday. External Affairs Minister Dr. S. Jaishankar participated in the meeting along with Foreign Ministers of Poland, Hungary, Slovakia and the Czech Republic. The meeting was held under the Slovak Presidency of the V4.

The Ministers exchanged views on ways to strengthen engagement between India and the Visegrad Group. They acknowledged the strong bilateral relations that exist between India and each of the V4 countries, and noted the potential for the V4+India format to complement and add further momentum to these ties.

External Affairs Ministry said that the discussions covered opportunities for cooperation in areas such as trade and investment, technology and innovation, resilient supply chains, defence and security, connectivity, education, mobility and people-to-people exchanges. The Ministers also discussed possibilities for greater interaction between

businesses, academic and research institutions and other stakeholders from India and the V4 member states.

The Ministers also exchanged perspectives on global and regional developments, peace and security, and cooperation in multilateral fora. Discussions included the need for reformed multilateralism and addressing contemporary global challenges, including those affecting the Global South.

The Ministry stated that the inaugural meeting marked an important step in establishing ngagement between India and the Visegrad Group at the Foreign Ministers' level. The V4+India format offers an additional platform for dialogue and cooperation, building upon India's longstanding and substantive relations with V4 countries.

The V4+India group is a diplomatic dialogue format that brings together India and the Visegrád Group (V4)-comprising Central European nations Poland, Hungary, Slovakia, and the Czech Republic. The Visegrad Group (V4) is a cultural and political alliance that aims to advance cooperation in military, economic, cultural, and energy affairs.

**<><>AMAN/1046 HRS**

**SJ MP-I 22.09.2026**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has predicted the formation of a low-pressure area over the Bay of Bengal. It is likely to intensify into a deep depression in the next 24 hours, resulting in heavy to very heavy rainfall over coastal Andhra Pradesh and Odisha today. Heavy rainfall is also likely to prevail over Jharkhand, Karnataka, Konkan, Goa, Madhya Maharashtra, Telangana, Chhattisgarh, Gangetic West Bengal, Assam and Meghalaya during the day. Meanwhile, Andaman and Nicobar Islands, Andhra Pradesh, Gangetic West Bengal, Konkan, Goa, Madhya Maharashtra, Marathwada, Odisha, Tamil Nadu, Puducherry, Karaikal and Telangana are expecetd to witness thunderstorms accompanied by lightning and gusty winds during the next two days.

**<><>SAUMYA/0741 HRS**

**SJ MP-I 22.09.2026**

**HEALTH SECRETARY-AI**

Union Health Secretary Punya Salila Srivastava has said that India’s digital foundation, built through Aadhaar and strengthened by the Ayushman Bharat Digital Mission and ABHA IDs, has enabled the country to build a scalable and interoperable digital health ecosystem. Speaking at a fireside chat on 'Grounding the Frontier: A Global South AI Framework' in New York, she highlighted India’s experience in using AI and digital health innovations for the Global South.

She said AI models must learn from contextual and representative data to deliver solutions that are relevant to the populations they serve. She also highlighted the use of AI in clinical decision support, longitudinal health records and identifying disease hotspots. Ms Srivastava highlighted the Strategy for AI in Healthcare (SAHI) as a framework for responsible and effective adoption of AI in health, underlining India’s experience in taking technology-enabled solutions to scale. The discussion also explored how AI can help advance healthcare and development outcomes across the Global South and contribute to progress towards the Sustainable Development Goals.

**<><>SAUMYA/0820 HRS**

**SJ MP-II 22/09/2026**

**INDIA G20 ENERGY CONCENSUS**

India has joined other G20 nations in adopting four consensus outcomes covering household energy access, infrastructure approvals, water reuse and secure critical-mineral supply chains. At a three-day meeting in Houston, Texas, hosted by The White House National Energy Dominance Council, the departments of Energy and the Interior, and the Environmental Protection Agency. For homes, they backed scalable options like using liquefied petroleum gas (LPG) to quickly replace traditional biomass, which helps developing countries switch to cleaner cooking fuels. They also called for faster and more predictable government permitting processes for energy infrastructure projects. Additionally, the nations launched a voluntary water-reuse initiative to recycle water based on its quality across farming, manufacturing, and community sectors. Finally, the members agreed to work together voluntarily to secure and diversify the supply chains of critical minerals through shared data, innovation, and joint investments.

**VISHAL/IANS/0632**

**GAURAV DP-I 22/09/2026**
**EC - BYPOLL**

The Election Commission today announced bypoll for one seat of Rajya Sabha in West Bengal. The seat was vacant due to the resignation of TMC MP Rukmini Mallik. Nomination will begin on 29th of this month and polling will be held on 16th October. The Commission has also announced the MLC election for 11 seats in Uttar Pradesh, eight seats in Bihar, five seats in Maharashtra and four seats in Karnataka. Nomination for the polls will begin on 29th of this month and polling will be held on 23rd October.

**<><>ANUPAM/DIPENDRA/1130 HRS**

**GAURAV :: MADHVI DP-II 22.09.2026**
**MANDANA CREATES HISTORY**

India's women's opener Smriti Mandhana has created history as she has become the first cricketer in the world to score 11,000 runs in women's international cricket. Smriti made this record during the Asian Games final against Sri Lanka at Korogi Sports Park in Nisshin. Mandhana smashed three sixes and three fours in the first four overs to get India off to a

blistering start.  She surpassed former Indian captain Mithali Raj's record of 10,868 runs.

**PAYAL/NET/ MAIL/ 1148 HRS**